ఉద్యమకారుడికి నివాళులర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వినోద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూ బ్‌నగర్, జూన్ 15: తెలంగాణ ఉద్యమకారుడు వినోద్ చిత్రప టానికి పూలమాల వేసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాళులర్పించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని హనుమాన్‌పురలో నివాసం ఉంటున్నా వినోద్ మృతి చెందిన విషయం తెలుసుకున్నా శ్రీనివా స్‌గౌడ్ ఆయన ఇంటికి వెళ్లి వినోద్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినోద్ మృతి పార్టీకి తీరని లోట న్నారు. బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన చేసినా సేవలు కొనియా డారు. వినోద్ చని పోయినప్పుడు తాను అందుబా టులో లేకపోవడంతో తీవ్ర దుఖం కలిగిందన్నారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారు. మాజీమంత్రితో కలిసి పరామర్శించిన వారిలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొర మోని నర్సిములు, మాజీ ముడా చైర్మన్ గంజివెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాడం ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు శివరాజ్, బీఆర్ఎస్ నాయకులు చిట్యాల సుధాకర్, ఇమ్రాన్ తదితరులు

సీఎం ఇచ్చినహామీ నెరవేర్చకపోవడం విడ్డూరం

- **ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి**
- **టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కిష్టయ్య**

సమావేశంలో మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కిష్టయ్య

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 15 : సీఎం రేవం త్‌రెడ్డి ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో పదోన్నతులు, బదిలీలు చేపట్టి విద్యా సంవత్సరం నష్ట పోకుండా చర్యలు తీసుకుం టామని ఇచ్చిన హామీని అమలు పర్చకపోవడం విడ్డూరంగా ఉందని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కిష్టయ్య అన్నారు. ఆదివారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వెంటనే ఉపా ధ్యాయుల పదోన్నతులు చేప ట్టాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల బిల్లులు మంజూరై ఈ-కుబేర్‌లో మూలు గుతున్నా పట్టిం చుకునే దిక్కులేకుండా పోయిందన్నారు. జిల్లాఅధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ.. పీఆర్సీ నివేదికను వెంటనే వెలువరించి మెరుగైన పీఆర్సీ ప్రకటించి అమలు చేయాలన్నారు. జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేశ్ మాట్లాడుతూ.. మహ బూబ్‌నగర్ జిల్లావిద్యాశాఖ అధికారులు అక్రమ డిప్యూ టేషన్లకు తెరలేపుతున్నారని, వీటిని ఆపకపోతే ఉద్య మిస్తామని హెచ్చరించారు. డీఈవో కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, నర్సిహులు, కోశా ధికారి భాస్కర్, జిల్లా కార్యదర్శులు మన్యం, కిష్ట్యానాయక్, అజయ్, హేమంత్‌కుమార్, శివరాజు, వెంకటయ్య, ఖాదరయ్య, జయంతి, ఎం.శ్రీనివాస్, శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు, మండలాల అధ్యక్ష కార్యదర్శులు, సంఘాల సభ్యులు నాయకులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత స్కీంలతో జాగ్రత్తగా ఉండాలి

మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయ ణపేట, జూన్ 15 : మోస పూరిత స్కీంలు, నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. ఆదివారం ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం నేరగాళ్లు విలాసవంతమైన వస్తువులు ఇస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని రకరకాల మాయమాటలతో ఆఫర్లుపెట్టి ప్రజలనుంచి సభ్య త్వాలను స్వీకరిస్తారని తెలిపారు. వారితో మరి కొంత మందిని సభ్యులుగా చేర్పిస్తే అధిక మొత్తంలో డబ్బులు వస్తాయని మభ్యపెడ తారని వారి మాటలు నమ్మరాదన్నారు. జిల్లాలో జరు గుతున్న సైబర్ నేరాలను జిల్లా సైబర్ సెక్యూరిటీ టీం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు సైబర్ నేరాలకు గురైతే 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

మొహర్రం రాష్ట్ర పండుగగా గుర్తించాలి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 15 : మొహరం పీర్ల పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని టీఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.ఖలీల్ డిమాండ్ చేశారు. ఆదివారం మహబూ బ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీఎ ఫ్‌టీయూ కార్యాలయంలో పీర్ల పండుగ (మొహర్రం) నిర్వాహకుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.గట్టన్న ఆధ్వర్యంలో మహబూ బ్‌నగర్ ఉమ్మడి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వ హిచారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఖలీల్ హాజరై మాట్లా డారు. ప్రభుత్వం పీర్ల పండుగను గుర్తించాలన్నారు. అనంతరం టీఎ ఫ్‌టీయూ కార్యాలయం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు ఊరేగింపు ర్యాలీ ప్రదర్శన చేప ట్టారు. ఈ కార్యక్రమాల్లో మొహర్రం నిర్వాహకుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.గట్టన్న, ఎండీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం పేరుతో మోసం

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 15 : సామాజిక న్యాయం పేరుతో దళితులను, బల హీన వర్గాలను రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాధాకృష్ణ, జిల్లా కార్యదర్శి కురుమయ్య అన్నారు. శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం మహ బూబ్‌నగర్‌లో సామాజికన్యాయం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విద్యాహక్కు చట్టాలపై వారు అవగాహన కల్పించారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ స్కూల్స్, కాలేజీల్లో అడ్మిషన్‌ఫీజు రద్దు చేయాలన్నారు. అధికంగా ఫీజులను నియంత్రించాలనే డిమాండ్‌తో ఈనెల 20, 21 తేదీల్లో మండల కార్యాల యాల ఎదుట ధర్నా నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో జిల్లాఉపా ధ్య క్షులు ఆదివిష్ణు, బాలరాజు, వెంక టేశ ములు, నాయకులు మనోహర్, మొగులయ్య పాల్గొన్నారు.

నత్తనడకన భవన నిర్మాణాలు

- **అటకెక్కిన పరిశోధనలు.. అందుబాటులోకి అదనపు తరగతి గదులు**
- **క్యాంటిన్ నిర్మాణం పూర్తయినా.. అందుబాటులో రాని సేవలు**

అకాడమిక్ బిల్డింగ్‌పై నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు ఆగుతూ.. సాగుతూ..

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 15 : పాల మూరు విశ్వవి ద్యాలయం పరి శోధనలకు అడ్డాగా మారనుందని భావించినా.. నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ఉమ్మడి పాలమూరులో ఉన్నతవిద్యకు తలమానికంగా వెలు గొందుతున్నా.. పర్య వేక్షణలోపం, పట్టించుకోలేని కార ణంగా చదువుల కోవెల.. సమస్యలే మెండుగా అన్న చందంగా మారు తోంది. రూ.10కోట్లతో పరి శోధనాలయం, రూ.50ల క్షలకు పైగా వెచ్చించి నిర్మించిన క్యాంటీన్, పార్కింగ్, న్యాయ, ఇంజినీరింగ్ కళా శాలల నిర్వహణలో భాగంగా అకాడమిక్ భవనంపై రూ.లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న అదనపు తరగతి గదుల నిర్మా ణాలు ఆగుతూ కొనసా..గుతున్నాయి.

ఉమ్మడి పాల మూరు జిల్లాలో ఉన్నత విద్యకు సంబంధించి సెంట్రల్ రీసెర్చ్ ఫెసిలి టేషన్ బిల్డింగ్ (సీఆర్ఎఫ్‌బీ) పరిశోధనాలయం పెద్ద ముందడుగు అవుతుందనుకున్నా.. ఒకడుగు ముందుకు పది అడు గులు వెనక్కి అన్న ట్లుగా ఉంది పరిస్థితి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే పరికరాలు అందు బాటులోకి వస్తాయని భావించినా.. విద్యార్థులు, పీహెచ్‌డీ స్కాలర్స్‌కు నిరాశే ఎదురవుతోంది. ఈ భవన నిర్మాణం పూర్తయితే ఉమ్మడి శాస్త్రీయ పరిశో ధనలు, విదేశీ వైద్య విశ్వవి ద్యాల యాలతో అనుసం ధానం చేయడం ద్వారా సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టేందుకు అ వ కాశం లభిస్తోంది. సీఆర్ఎఫ్‌డీ వేదిక గా పరిశో ధన విద్యార్థుల అభ్యాసం, బోధనలు, ఉపాధ్యాయ శిక్షణ వంటి విద్య అంశాలపై దృష్టి సారించేందుకు అవకా శాలు ఉంటాయి. స్వీయ పరి శీలన, ప్రయోగాత్మక పరిశీలన చేపట్టనున్నారు. పీయూలో ఇంజినీరింగ్, లా కళా శాలల ఏర్పాటు నేప థ్యంలో అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టారు. అవి యథారాజా తథాప్రజా అన్నట్లుగా సాగుతున్నాయి.


నిర్మాణం పూర్తయి ఆర్నెళ్లవుతున్నా.. వినియోగంలోకి రాని క్యాంటిన్ సేవలు

పీయూ క్యాంపస్‌లో యూనివర్సిటీ పీజీ కళా శాల సమీపంలో 80మంది కూర్చునేలా క్యాంటీన్ నిర్మాణం పూర్త యినా నేటికీ వాటి సేవలు వినియోగంలోకి తీసుకురావడం లేదు. టీజీ పీఈ సెట్ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి అభ్యర్థులు వచ్చినా.. వారికి అల్పాహారం, ఇతరత్రా తినుభం డరాలు, కనీసం ఛాయ్ తాగుదామన్నా.. సౌకర్యం లేకపోవడంతో వారు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

ఏడాదిగా కొనసాగుతున్న పరిశోధనాలయం భవన నిర్మాణం

మంత్రికి వినతి

మక్తల్, జూన్ 15 : మక్తల్ మండలం పారేవులలో అంగన్వాడీ కేంద్రానికి భవనం మంజూరు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరికి ఆదివారం యువ కులు గోవిందు, ఆనంద్, అంజి, హరికృష్ణ, అశోక్, తిరుమలేశ్, ప్రవీణ్ వినతిపత్రం అందజేశారు. పాఠశాల బిల్డిం గ్‌లో కేంద్రాన్ని నిర్వహిస్తున్నారని, శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెల కొన్నదన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ ఉపయోగించుకోవాలి

కృష్ణ, జూన్ 15 : మండల కేంద్రం తోపాటు ముడుమాల, చేగుంట గ్రామాల్లోని రైతువేదికలో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు రైతులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరు గుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.

సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

నారాయ ణపేట టౌన్, జూన్ 15 : డిగ్రీలో అడ్మి షన్ కోసం ఫేస్2లో సీటు పొందిన విద్యార్థులు ఈనెల 18వ తేదీ లోగా కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ మేర్సీ వసంత ఆదివారం ప్రకటనలో తెలిపారు. అలాగే ఇప్పటి వరకు డిగ్రీలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసు కోని వారు దోస్త్ ఫేస్ 3లో భాగంగా జూన్ 19వ తేదీలోగా దరఖాస్తు చేసు కోవాలని సూచించారు.

పట్టణ సమస్యలు పరిష్కరించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 15 : మహ బూబ్‌నగర్ పట్టణ స్థానిక సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నల్ల వెళ్లి కురుమూర్తి తెలిపారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలు ఎదు ర్కొం టున్న సమస్యలపై పాలకులు అధ్యయనం చేసి పరి ష్కారం చేయాలన్నారు. దివిటిపల్లి డబుల్‌బెడ్రూం దగ్గర చాలా మంది పనుల కోసం మహబుబ్‌నగర్ పట్టణానికి రాకపోకలు సాగిస్తుం టారని రైల్వే బ్రిడ్జిదగ్గర రోడ్డుసౌకర్యం కల్పించాలన్నారు. జూలై 9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి చంద్రకాంత్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

నారాయణపేట, జూన్ 15 : ప్రతిఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఏఎస్సై ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్ట ణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు చేపట్టి వాహన దారులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు.

చెరువులో పడి వ్యక్తి మృతి

మరికల్, జూన్ 15 : చెరు వులో పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకున్నది. ఎస్సై రాము కథనం మేరకు మండలంలోని పెద్దచింత కుంట గ్రామానికి చెందిన మల్లేశ్ (43) ప్రతి ఆదివారం చెరువు వద్దకు వెళ్లి తిమర పూలు తీసుకోని శివాలయంలో పూజలు చేసేవాడు. ఇదేక్రమంలో ఆదివారం ఉదయం పూల కోసం చెరువు వద్ద వెళ్లి పూలు తీసుకుంటుండగా ప్రమాదవ శాత్తు చెరు వులో పడి మృతి చెందాడు. మృతుడి భార్య యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

క్రషర్ పరిశ్రమలో కార్మికుడి మృత్యువాత

బాలానగర్, జూన్ 15 : బాలానగర్ పోలీస్‌స్టే షన్ పరిధిలోని పెద్దాయపల్లి శివారులోని ఓ క్రషర్ పరిశ్రమలో పని చేసే బిహార్‌కు చెందిన కార్మికుడు శనివారం మృతిచెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. బిహార్‌కు చెందిన రంజన్ మహతు (33), ఆయన తమ్ముడు రాజ్‌కుమార్ మూడు నెలులుగా పెద్దాయపల్లి శివారులోని స్నేహ క్రషర్ పరిశ్రమలో కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నారు. ఈనెల 13న రాత్రి పరిశ్రమలో అన్నద మ్ములు ఇద్దరూ పనిచేస్తున్నారు. శనివారం తెల్లవారుజా మున 4గంటల ప్రాంతంలో రంజన్ మహతు పని ముగిం చుకుని గదికి వచ్చి పడుకున్నాడు. మధ్యాహ్నం 12గంటల సమయంలో తమ్ముడు రాజ్‌కుమార్ గదికి వచ్చి చూడగా రంజన్ మహతు పడుకునే ఉన్నాడు. సాయంత్రం నాలుగుగంటల ప్రాంతంలో కూడా నిద్రలేవక పోవడంతో గమనిం చగా రంజన్ మహతు చని పోయి ఉన్నాడు. రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు ఆదివారం కేసున మోదు చేసినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

నేటి నుంచి 'రైతునేస్తం' కార్యక్రమం ప్రారంభం

- **రైతువేదికల్లో పండుగ వాతావరణం ఉండాలి**
- **కలెక్టర్ విజయేందిరబోయి**

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 15 : రైతునేస్తం కార్యక్రమం ప్రారంభోత్సవం నేపథ్యంలో జిల్లాలోని రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌కు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విజయేందిరబోయి సంబం ధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా అధికారులతో వెబ్ఎక్స్ నిర్వ హిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి రైతునేస్తం కార్య క్రమాన్ని ప్రారంభించి రైతులతో వీసీ ద్వారా ముఖాముఖి మాట్లాడ తారని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 86 రైతువేదికలు ఉన్నాయన్నారు. ఇప్పటికే 16 రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ విధానం అందుబాటులో ఉండగా సోమవారం మరో 32 అందు బాటులోకి రానున్నాయన్నారు. రైతువేదికల్లో సోమవారం 3గంటల వరకు కనీసం 250మంది రైతులు సిద్ధంగా ఉండేలా జిల్లా వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు చర్యలు తీసు కోవాలని కలెక్టర్ ఆదేశించారు. 3 గంటల నుంచి 4 గంటల వరకు టెక్నికల్ సెషన్ ఉంటుందని, సాయంత్రం 4గంటలకు సీఎం పాల్గొం టారని తెలిపారు. రైతువేదికల్లో పండగ వాతావరణం కన్పించాలని మామిడి తోర ణాలు, కొబ్బరి మట్టలు, ఆకులు, పూలతో అలంకరించాలన్నారు. మండలస్థాయి అధికారులు, వ్యవసాయ అధికారులు, మండల ప్రత్యేకా ధికారులు విధిగా హాజరు కావాలన్నారు. కార్యక్రమానికి ఎంపీలు, ఎంఎ ల్యేలు, కలెక్టర్, అదనపు కలెక్టర్, ఆర్డీవో, జిల్లా మండల స్థాయి అధికారులు అంతా హాజరవుతారని రైతులు రైతు నేస్తం కార్య క్రమాన్ని సద్విని యోగం చేసు కోవాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మాజీ ఎమ్మెల్యే అభినందనలు

విద్యార్థులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయ ణపేట, జూన్ 15 : నిన్న వెలువడిన నీట్ ఫలితాలలో పేట పట్టణానికి చెందిన మహ్మద్ ఫయాజ్ రంగ్రేజ్ కుమార్తె సకీన ఫాతిమా 574 మార్కులతో ఆల్ ఇండియాలో 4,533 ర్యాంకు సాధించింది. అదేవి ధంగా మహ్మద్ తాజుద్దీన్ చాంద్ కుమారుడు మహ్మద్ హాజీ మియాచాంద్ 418 మార్కులతో 1ల క్షా75వేల ర్యాంకు సాధించాడు. ఆదివారం విద్యార్థులు పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలువగా, వారిని రాజేందర్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు. మునుముందు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాం క్షించారు.

కల్వర్టుకు మరమ్మతులు చేయాలి

నిరసన తెలుపుతున్న నాయకులు

ధన్వాడ, జూన్ 15 : మండల కేంద్రంలోని దళితవాడలో ఇటీవల ధ్వంస మైన కల్వర్టుకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం సీపీఐ ఆధ్వర్యం లో నిరసన చేశారు. కల్వర్టు ధ్వంసంకావడంతో పాతపల్లి, కంసాన్‌పల్లి గ్రామాలకు రాక పోకలకు ఇబ్బందులు ఏర్పడినట్లు వారు తెలిపారు. వెంటనే అధికారులు కల్వర్టు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింహులు, మల్లేశ్, రాజు, రాఘవేంద్ర, పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

నారాయణపేట టౌన్, జూన్ 15 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్య క్షుడు హన్మేశ్, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో టీయూసీఐ మొదటి మహాస భను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు కార్మిక ప్రజావ్యతిరేక ప్రభుత్వా లేన్నారు. కార్మికసంఘాల ఐక్యత ను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కార్మికచట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా మార్చి కార్మిక సంఘాల అణిచి వేతకు ప్రయత్నం చేస్తుందన్నారు. కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వ హిచారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు రాము, కాశీనాథ్, యాద గిరి, జయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు

- **రీ కౌంటింగ్, రీ వాల్యుయేషన్‌కు ఈ నెల 18న తుదిగడువు**
- **ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శివయ్య**

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 15 : వివిధ కారణాలతో చదు వుకు దూరమైన వారికి తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) పది, ఇంటర్ విద్య చదివే అవకాశం కల్పిస్తుందని ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ ఎం.శివయ్య తెలిపారు. సార్వత్రిక చదువు.. భవితకు ఆదరువుగా నిలుస్తుందన్నారు. వయసుతో సంబంధం లేకుండా చదువుకు నేదుకు మంచి వేదికనే కాకుండా భవిష్యత్తులో ఉన్నత చదు వులు చదివి కొలు వులు సాధించవచ్చన్నారు. అభ్యాసకులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు అందజేయడంతో పాటు ప్రభుత్వ సెలవుదినాల్లో 30 తరగతులకు మించకుండా తరగతులు ఉంటాయన్నారు. పది, ఇంటర్మీడియట్ చదవ డానికి 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఈ అడ్మి షన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యిందన్నారు.

బడిమధ్యలో మాని వేసిన, పదోతరగతి ఫెయిలై 14 ఏండ్లు నిండిన వారికి 10వ తరగతి చదు వుకునే అవకాశం ఉందన్నారు. 15 సంవత్సరాలు నిండి 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి, ఇంటర్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ కోర్సు చదు వుకునే అవకాశం ఉందన్నారు. మహి ళలకు పలు వృత్తి, వ్యాపార రంగాల్లో ఉన్నవారికి ఉద్యోగులకు, ప్రజా ప్రతిని ధులకు, వివిధ సంఘా సభ్యులకు, సామాజికంగా ఆర్థికంగా వెనుక బడిన వర్గాల వారికి ఇది ఒక సదవకాశం అన్నారు. ముఖ్యంగా సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వ హిస్తారని తెలిపారు. జులై 11వతేదీ లోపు అడ్మిషన్లకు అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాలకు ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ ఫోన్ నెం 9704209060ను సంప్రదించాలని పేర్కొన్నారు.

రీకౌంటింగ్, రీవా ల్యూ యేషన్‌కు ఈ నెల 18 తుది గడువు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ఏడాది మే 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు నిర్వహించిన పదో తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల రీ కౌంటింగ్, రీ వాల్యుయేషన్ (ఫొటో కాపీ) కోసం ఈ నెల 18వ తేదీలోపు దర ఖాస్తు చేసు కోవాలని శివయ్య తెలిపారు. ఇంటర్మీ డియట్ రీ కౌంటిం గుకు ప్రతి సబ్జెక్టుకు రూ.400లు, పదో తరగతి ప్రతి సబ్జెక్టుకు రూ.350 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇంటర్, పదోతరగతి రీ వాల్యు యేషన్‌కు ప్రతి సబ్జెక్టుకు రూ.1200 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని ఈ ఫీజును www.telanganaopenschool.org లేదా మీసేవ ద్వారా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి ప్రత్యేక దరఖాస్తు ఫారం పంపాల్సిన అవసరం లేదన్నారు.

ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యవర్గం ఎన్నిక

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జూన్ 15 : తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహిళా విభాగం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా అధ్య క్షురాలుగా తెలుగు రాధను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్య క్షుడు మెట్టుకాడి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు రాధ మాట్లాడుతూ ముదిరాజ్ మహి ళ సాధికారత సాధిం చడంతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా కృషిచేస్తానని పేర్కొన్నారు. నూతన కార్యవర్గానికి నియామక ఉత్తర్వులు అందజేశారు. మహిళా విభాగం ఉపాధ్య క్షులుగా వాకిటి లక్ష్మి, వైష్ణవి, సుజాత, పావని, ప్రధాన కార్యదర్శిగా పసుల రమా దేవి, కార్యదర్శులుగా సువర్ణ, శారద, సంయుక్త కార్యదర్శులుగా సున్నాల లక్ష్మీ, పిట్టల లక్ష్మి, కృష్ణవేణి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అలివేల, అంజని, ప్రచార కార్యదర్శిగా వరలక్ష్మీ, కోశా ధికారిగా పిల్లి జయమ్మ, కార్యవర్గ సభ్యులుగా ఎల్లమ్మ, భాగ్యలక్ష్మీ, సంధ్య, రాజేశ్వరీ తదితరులను ఎన్నుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మరికల్ : 1996-97 పదో తరగతి విద్యార్థులు

నారాయణపేటలో సమ్మేళనంలో పాల్గొన్న మిత్ర బృందం

నారాయ ణపేట టౌన్/ మరికల్, జూన్ 15 : నారాయణపేట పట్ట ణంలోని వైదిక ఉన్నత పాఠశాలలో 1990-1991 విద్యా సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 34ఏళ్ల తర్వాత ఒకేచోటకు చేరిన వారు పాఠశాలలో చదు వుకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1996-97బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మే ళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు బుగ్గప్ప, బాల్‌రెడ్డి, ఉమా శంకర్ పాల్గొన్నారు.